
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వనపర్తి

బుధవారం 9, ఆగస్టు 2017, పేజీలు 20



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్వేతామహంతి

ఆడపిల్లల ఆత్మగౌరవాన్ని కాపాడాలి

● కలెక్టర్ శ్వేతామహంతి

20


నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ

సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

● హరితహారం మొక్కలను సంరక్షించాలి
● నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

20

పాముకాటుకు బాలుడి మృతి

● చికిత్స పొందుతున్న తల్లి

7

కాలువలో పసికందు మృతదేహం

నునుపుగా ఉన్న విశాలమైన రోడ్డు.. మధ్యలో డివైడర్... ఇంకేముంది హైదరాబాద్ నుంచి 210 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్నూలుకు కేవలం రెండు గంటల్లోనే చేరుకోవచ్చు. చాలా మంది తమ వాహనాలతో గంటకు వంద కిలోమీటర్లకు పైగా వేగంతో సర్రున దూసుకెళ్తున్నారు. పెబ్బేరు బైపాస్ రోడ్డు సమీపంలోకి రాగానే హటాత్తుగా రోడ్డు దాటుతున్న ఆటో, వేగంగా దూసుకుపోతున్న కారు ఢీ కొన్నాయి. ఆటోలో ఉన్న పలువురు మృతి చెందడం, వారి శవాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడడం క్షణాల్లోనే జరిగిపోయాయి. ఇలాంటి ప్రమాదాలు పెబ్బేరు బైపాస్ రోడ్ల వద్ద నిత్యం చోటు చేసుకోవడం మామూలే. 44వ జాతీయ రహదారిని అనుసరించి ఉన్న పెబ్బేరు మండల కేంద్రానికి సమీపంలో ఈ రెండు బైపాస్‌లు ఇప్పుడు డెత్‌స్పాట్స్‌గా మారాయి. అయితే ఈ బైపాస్ రోడ్ల దగ్గర కొంత మేరకు మలుపులు ఉండడం కారణంగా చెప్పవచ్చు. ● వనపర్తి/పెబ్బేరు

ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నాం
- ఓడీ రమేష్, ఎస్సై పెబ్బేరు




జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకై కృషి చేస్తున్నాం. వేగంగా వెళ్లే వాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నాం. జాతీయ రహదారిపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలుపకుండా చర్యలు తీసుకుంటున్నాం. అలాగే ద్విచక్ర వాహన దారులు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించి నడిపే విధంగా చూస్తున్నాం. ఇక మద్యం తాగి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం.

ప్రమాదాల బైపాస్

● వివరాలు మధ్య పేజీల్లో..

ఇవే డెత్ స్పాట్స్...

పెబ్బేరు రెండు బైపాసుల వద్ద పదుల సంఖ్యలో ప్రమాదాలు జరగగా, 15 మంది మృతి చెందారు. 50 మంది గాయపడ్డారు. గుర్రంగడ్డ రోడ్డు వద్ద 9 ప్రమాదాలు జరగగా ఐదుగురు మృతి చెందగా 11 మంది గాయపడ్డారు. హైదరాబాద్ వైపు ఉన్న బైపాస్ సమీపంలోని తోమాలపల్లి స్టేజీ వద్ద 9 ప్రమాదాలలో 11 మంది చనిపోగా 14 మంది గాయపడ్డారు. మరి కొన్ని చిన్న చిన్న ప్రమాదాలలో సైతం కొందరు మృతి చెందారు.


నిత్యం ప్రమాదాలు జరిగే పెబ్బేరు రెండో బైపాస్ రోడ్డు

● డేంజర్‌గా మారిన పెబ్బేరు బైపాస్ రోడ్లు
● జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు
● మలుపులు ఉండడమే కారణం
● మూడేళ్లలో 40 మందికి పైగా మృతి
● వందల మందికి గాయాలు
● గతంలో ప్రమాదాల భారిన డీకే అరుణ...కలెక్టర్ శ్రీదేవి
● వంతెనలు...సర్వీస్ రోడ్లు ఉంటేనే ఫలితం

గత ఏడాది అక్టోబరులో ప్రమాదానికి గురైన అప్పటి కలెక్టర్ శ్రీదేవి వాహనం (ఫైల్)

లక్ష్యం చేరడంలో నిర్లక్ష్యం

● వందశాతం మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకంజ
● నేటితో ముగియనున్న స్వచ్ఛ భారత్ టార్గెట్
● టార్గెట్ తక్కువ.... కాలయాపన ఎక్కువ
● వనపర్తి మున్సిపాలిటీ ఖాతాను ఫ్రీజర్‌లో ఉంచిన ప్రభుత్వం

3



వనపర్తి మున్సిపల్ కార్యాలయం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందిస్తాం..

● జీపీ. వెంకటస్వామి, జిల్లా అసిస్టెంట్ ఎస్సీ సాంఘిక సంక్షేమాధికారి



వనపర్తిటౌన్: జిల్లాలో ఉన్న హాస్టళ్ళలో విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించి వారిని మంచి చదువులు చదివించేందుకు కృషి చేస్తానని జిల్లా అసిస్టెంట్ ఎస్సీ సాంఘీక సంక్షేమాధికారి జీపీ. వెంకటస్వామి ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

జిల్లాలో ఎన్ని ఎస్సీ హాస్టళ్ళు, కళాశాల హాస్టళ్ళు ఉన్నాయి..

జిల్లాలో మొత్తం పాఠశాల హాస్టళ్ళు 18, కళాశాల హాస్టళ్ళు 4 ఉన్నాయి. పాఠశాల హాస్టళ్ళలో 14 బాలుర, 4 బాలికల హాస్టళ్ళు ఉన్నాయి. 2017 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు. కళాశాల హాస్టళ్ళలో 492 మంది విద్యార్థులు ఉన్నారు.

హాస్టళ్ళకు సొంత భవనాలు ఎన్నింటికి ఉన్నాయి..

పాఠశాల హాస్టళ్ళు 18కి ప్రభుత్వం నిర్మించిన భవనాలలో కొనసాగుతున్నాయి. కళాశాల హాస్టళ్ళకు నాల్గింటికి సొంత భవనాలు లేవు. ప్రభుత్వం వాటి కోసం ఇటీవల జిల్లాలో స్థలాలను గుర్తించి కేటాయించింది. నిధులు మంజూరు చేయాల్సి ఉంది.

ఈ విద్యా సంవత్సరం పెంచిన హాస్టల్ మెస్ చార్జీలు ఎంత..

హాస్టళ్ళలో చదువుతున్న విద్యార్థులకు ఈ సంవత్సరం మెను మెస్ చార్జీలు ప్రభుత్వం పెంచింది. అందులో మూడవ తరగతి నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు 750 నుంచి 950 వరకు పెంచింది. 8, 9, 10 తరగతి పిల్లలకు 11వందలు పెంచింది. కళాశాల విద్యార్థులకు వెయ్యి 50 నుంచి 15వందల రూపాయలవరకు పెంచింది.

కొత్త మెను ప్రకారం విద్యార్థులకు ఏయే ఆహారాన్ని ఇస్తున్నారు..

మారిన కొత్త మెను ప్రకారం ప్రతి రోజు రాత్రి గుడ్లు, ఉదయం రాగి మాల్ట్, పాలు, ఆదివారం మద్యాహ్నం చికెన్‌తో పులవ్, అరటి పండ్లు ఇస్తున్నాం. ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో తయారు చేసి విద్యార్థులకు అందిస్తున్నాం.



విద్యార్థులకు ఉపకారం

● నాణ్యమైన విద్యను అందించడమే పథకం లక్ష్యం

వనపర్తిటౌన్: జిల్లాలో ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ ఉపకార వేతనాలు అందిస్తుంది. ఈ పథకం ద్వారా ఆర్థిక ఇబ్బందులతో చదువు మానివేసిన విద్యార్థులకు లబ్ధిచేకూరుతుంది. పేద కుటుంబాలు తమ పిల్లలను చదివించడంలో ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా వారికి విద్య, ఇతర సంపన్న వర్గాల మాదిరిగానే కొనసాగాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఉపకార వేతనాలు అందిస్తుంది.

మెట్రిక్ పూర్వ ఉపకార వేతనం..

ఎస్సీ విద్యార్థులు ప్రైమరీ తరగతి నుంచి సెకండరీ స్థాయిలోకి ప్రవేశించే మధ్య కాలంలో డ్రాపవుట్స్ నివారించడానికి ప్రభుత్వ పాఠశాలలో 5 నుంచి 8వ తరగతి వరకు ఎస్సీ విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్నారు. నెలకు బాలురకు వంద, బాలికలకు 150 చొప్పున పదినెలలు ఈ ఉపకారవేతనాలు అందిస్తారు. హాస్టళ్ళలో ఉండని విద్యార్థులకే ఇది వర్తిస్తుంది.

రాజీవ్ విద్యా దీవెన..

సెకండరీ స్థాయి నుంచి కాలేజీలో చేరే షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల డ్రాపవుట్స్ నివారించడానికి ఈ పథకాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చింది.

అర్హత..

ఎస్సీ విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో 9నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. ప్రతి విద్యార్థికి 150 వంతున హస్టల్‌లో చదివితే 350 రూపాయలు 10 నెలలో మంజూరు చేస్తారు. ఇదే కాకుండా అదనంగా అడ్‌హక్ గ్రాంటు కింద 750 రూపాయలు, హాస్టల్స్‌లో అయితే వెయ్యి రూపాయలు ప్రతి సంవత్సరం ఇస్తారు.

విద్యార్థి కుటుంబ ఆదాయం 2లక్షల లోపు ఉండాలి. ఇంటర్ విద్యార్థులకు 24 సంవత్సరాల లోపు ఉండాలి. డిగ్రీ విద్యార్థులకు 29 సంవత్సరాలలోపు పీజీ విద్యార్థులకు 34 సంవత్సరాల లోపు ఉండాలి.

ధరఖాస్తు చేసుకోవడం ఎలా..

సంబంధిత ఈ పాస్ పోర్టల్‌లో నేరుగా ధరఖాస్తు చేసుకోవాలి. లేదా జిల్లా షెడ్యూల్ట్ కులాల అభివృద్ధి జాయింట్ డైరెక్టర్‌కు చదువుతున్న పాఠశాల కాలేజీల ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలి.

అంబేద్కర్ విదేశీ విద్యానిధి..

విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే ఎస్సీ విద్యార్థులకు ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విదేశీ విద్యానిధిని ప్రవేశపెట్టింది. ప్రతి విద్యార్థికి 10లక్షల ఫీజు, విదేశీ విమాన ప్రయాణ ఖర్చు, వీసా ఫీజు ప్రభుత్వమే భరిస్తుంది. దీనికి అర్హత పొందాలంటే గుర్తింపు పొందిన యునివర్సిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ గాని ఆపై కోర్సులలో అడ్మిషన్ పొంది ఉండాలి. కుటుంబ సంవత్సర ఆదాయం 2లక్షలకు మించరాదు. పీజీలో 60శాతం మా ర్కులు సాధించాలి. జీఆర్‌ఈ, టీవోఎఫ్ ఈ ఎల్‌లలో కనీస అర్హత సాధించి ఉండాలి. యూఎస్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్ దేశాలలో చదువుకోవడానికి మాత్రమే ఈ పథకం అవకాశం కల్పిస్తుంది.



సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయాలి

● డిప్యూటీ డైరెక్టర్ వీరభద్రరావు

పెబ్బేరురూరల్: సంపూర్ణ అక్షరాస్యత కోసం సాక్షర భారత్ కోఆర్డినేటర్లు కృషి చేయాలని డిప్యూటీ డైరెక్టర్ వీరభద్రరావు కోరారు. మంగళవారం మం డలంలోని తోమాలపల్లి, చెలిమిల్ల గ్రామాలలో పర్యటించారు. గ్రామకోఆర్డినేటర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వయోజన విద్యా కేంద్రాలకు అభ్యాసకులు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అందుకు కోఆర్డినేటర్‌తో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు. అనంతరం గ్రామ కోఆర్డినేటర్లకు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తోమాలపల్లి సర్పంచX అలివేలసురేందర్‌గౌడ్, ఎంపీటీసీ మణ్యం, చెలిమిల్లలో ఎంపీటీసీ సురేష్‌బాబు, మండల కోఆర్డినేటర్ మేధా, నారాయణమ్మ, రంగన్న, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం

మదనాపురం: మండలంలోని నెల్విడి గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం చేపట్టారు. మంగళవారం గ్రామ పరిసరాలలో సుమారు 500 ఈత మొక్కలను నాటారు. ఈత మొక్కల పెంపకం వలన గౌడకులస్థులకు కుల వృత్తికి మేలు జరుగుతుందని అన్నారు. ఎక్సైజ్ ఎస్సై ఖాజామైనోద్దీన్, నరసింహ్మాగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ బడుగురాము, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.



ఈత మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ సిబ్బంది



ఆధ్యాత్మికం

శ్రావణమాసంలో ...

నిత్య పూజలతో భగవంతుని కటాక్షం..


వనపర్తిటౌన్: ఆషాడ మాసం తర్వాత వచ్చే శ్రావణ మాసంలో అన్ని వారాలు శుభవారాలే ఈ మాసంలోనే తెలుగు ఇళ్ళలో నోములు, వరలక్ష్మి వ్రతాలు భక్తితో చేస్తారు. ఈ మాసంలోనే ప్రకృతి స్వరూపిణీ అయిన మహలక్ష్మి అనుగ్రహం ఎక్కువగా ఉంటుంది. ఈ మాసంలోనే రైతులు వ్యవసాయ పనులు మొదలు పెట్టి ప్రకృతి దేవతకు ప్రత్యేక పూజలు చేస్తారు.

సౌభాగ్యప్రదం.......

మహిళలు సౌభాగ్యం కోసం వ్రతాలను ఆచరించాలి. ఎక్కడ సౌభాగ్యం ఉంటే అక్కడ దీర్ఘాయుష్షు పొందడం జరుగుతుంది. ఇదికాకుండా సంతానం, సంపాధన, దాన్యం, ధైర్యం. ఆరోగ్యం, కుటుంబం, విద్య, విజయం ఇవన్నీ లక్ష్మీదేవి ప్రసాదంగా భావించి నిత్యపూజలు చేయాలి. ఈ మాసంలో వరలక్ష్మీ వ్రతం ఆచరించడం వలన ఆదిలక్ష్మి, గజలక్ష్మీ, ధనలక్ష్మీ, దాన్యలక్ష్మీ, సంతాన లక్ష్మీ, ధైర్యలక్ష్మీ, విజయలక్ష్మీ, విద్యాలక్ష్మీ వీళ్ళందరు అష్టలక్ష్ములుగా వరలక్ష్మీ వ్రతం ద్వారా కటాక్షం పొందుతారు.

సత్ప్రవర్తన కలిగి ఉంటేనే..

సత్ప్రవర్తన కలిగి ఉంటేనే వరలక్ష్మీ వరిస్తుందని పురోహితులు, వేదపండితులు చెబుతుంటారు. వరలక్ష్మీ వ్రతం నాడు పచ్చి బియ్యపు పిండితో చలిమిడిని ఉండ్రాళ్ళు చేసి వాయనంగా ఇవ్వాలి. 12 ఉండ్రాళ్ళు అమ్మవారికి 12 బ్రహ్మణునికి, 12 నైవేద్యంగా అమ్మవారికి సమర్పించాలి. తర్వాత ముత్తయిదువులందరికీ పూజ చేసి వాళ్ళనే వరలక్ష్మి అమ్మవారిగా బావిస్తూ వాయనం సమర్పించుకోవాలి. పుచ్చుకున్నవారు పుచ్చుకుంటినమ్మ, ఇచ్చుకున్నవారు ఇచ్చుకుంటినమ్మ అంటూ దీవించి, దీవెనలు పొందాలి. శ్రావణమాసం అన్నింటికి పవిత్రమైన మాసమని శుక్ర, శని వారాలే కాకుండా అన్ని వారాలు భగవంతుడికి పవిత్రమైనదని వెంకటేశ్వర ఆలయ ధర్మకర్త రఘు శర్మ తెలిపారు.





పూజలు అందుకుంటున్న అమ్మవారు



శ్రావణ శనివారం రోజు సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు

జీవో 342ను అమలు చేయాలి..

● చంద్రశేఖర్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి



లీడర్ వాయిస్

వనపర్తిటౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో 342ను వెంటనే అమలు చేయాలని అందులో జీవో 2లోని అడెక్వేసీని తొలగించి ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతులు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. జీవో 223 ప్రకారం ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలి. తెలంగాణలో ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన పాఠశాలల మూసివేతను ఆపాలి. ప్రభుత్వ పాఠశాలలో 5, 8తరగతులకు డిటెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే నిలిపి వేయాలి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు వెంటనే డీఎస్సీని నిర్వహించాలి. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలి.

పెద్దగుట్ట మైనింగ్‌ను పరిశీలించిన సీపీఎం బృందం


మైనింగ్‌ను పరిశీలిస్తున్న సీపీఎం బృందం

పెబ్బేరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ మాఫియాతో కలిసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ ఆరోపించారు. మంగళవారం శాఖాపూర్ గ్రామ సమీపంలో ఉన్న పెద్దగుట్ట మైనింగ్ గుట్ట జిల్లా సీపీఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా సీపీఎం కార్యదర్శి జబ్బార్ మాట్లాడుతూ 1999 రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు 20 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చిందని, 2014లో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనింగ్ కాంట్రాక్టర్‌ను రిన్యువల్ చేసిందన్నారు. ఈ అక్రమ మైనింగ్ వల్ల శాఖాపూర్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, జాతీయ సంపదను కాపాడాల్సిన ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం జరిగిందన్నారు. ఈ మైనింగ్ వల్ల పంటపొలాలు తీవ్రంగా దెబ్బతింటాయని, దీని వల్ల తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. రైతుల పొలాలను మైనింగ్ కాంట్రాక్టర్ తీవ్రంగా నష్ట పరిచారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ కాంట్రాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు. పర్యటించిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాంచంద్రయ్య, అధికారులు రాఘవరెడ్డి, రైతు సంఘం నాయకులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం చేరడంలో నిర్లక్ష్యం

- వందశాతం మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకంజ
- నేటితో ముగియనున్న స్వచ్ఛ భారత్ టార్గెట్
- టార్గెట్ తక్కువ.... కాలయాపన ఎక్కువ
- వనపర్తి మున్సిపాలిటీ ఖాతాను ఫ్రీజర్‌లో ఉంచిన ప్రభుత్వం



వనపర్తి/వనపర్తి పురపాలకం: రాష్ట్రంలోని మున్సిపాలిటీలను బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత(ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ- ఓడిఎఫ్) పట్టణాలుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మున్సిపల్ అధికారుల నిర్లక్షంతో చేరలేక పోతోంది. వనపర్తి మున్సిపాలిటీ వందశాతం మరుగు దొడ్ల నిర్మాణం చేపట్టడంలో విఫలమయింది. దీంతో ఓడీఎఫ్ సాధించడంలో వెనుకంజ వేసిన మున్సిపాలిటీల బ్యాంకు ఖాతాలను స్తంభింప చేస్తూ మున్సిపల్ డైరెక్టర్ టీకే శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ఈ నెల 10వ తేదీ నాటికి స్వచ్ఛ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దేలా సర్కార్ అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించింది. స్వచ్ఛ భారత్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు లేని ప్రతి కుటుంబం నిర్మించుకోవాలని స్పష్టం చేసింది. ఇందులో భాగంగా మున్సిపల్ పరిధిలో నివసించే ప్రతి ఇంటా మరుగుదొడ్లు ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. 10 నాటికి వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో నివసించే ప్రజలందరి ఇళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరిగా ఉండాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. ఫలితంగా ఎవరూ బహిర్భూమికి వెళ్లకుండా తమ ఇంట్లో నిర్మించిన మరుగుదొడ్లని ఆ కుటుంబం తప్పనిసరిగా ఉపయోగగించుకోవాలనేది ప్రభుత్వ సంకల్పం. ఆగస్టు 10వ తేదీ అంటే నేటితో గడువు పూర్తయింది.

వనపర్తి మున్సిపాలిటీలో.....

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి మొత్తం 1356 దరఖాస్తులు రాగా, వాటిలో 1256 దరఖాస్తులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అర్హత కలిగినవిగా గుర్తించారు. 1256 మరుగుదొడ్లలో 1080 నిర్మాణం పనులు మాత్రం పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛ మున్సిపాలిటీ లక్ష్యం చేరుకోవాలంటే ఈ ఒక్క రోజు గడువు మాత్రమే మిగిలింది. యుద్ధ ప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినా లక్ష్యం నెరవేరదు. ఎందుకంటే ఇంకా 56 మంది లబ్ధిదారులు మరుగు దొడ్ల నిర్మాణాలు మొదలే పెట్టలేదు. మరో 100 మరుగుదొడ్ల పనులు సగం మాత్రమే పూర్తయ్యాయి. ఇదిలా ఉండగా లక్ష్యం చేరుకోని మున్సిపల్ కమిషనర్లపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. దీనిలో భాగంగా లక్ష్యం చేరుకోలేక పోయినందున వనపర్తి మున్సిపాలిటీ ఖాతాలను ఫ్రీజర్‌లో ఉంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

టార్గెట్ తక్కువ... కాలయాపన ఎక్కువ...

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఓడీఎఫ్ టార్గెట్ తక్కువగానే ఉన్నా పనులు చేపట్టడంలో కాలయాపన ఎక్కువగా ఉండడంతో పనులు పూర్తి కాలేదని తెలుస్తోంది. మొదట కేవలం 1326 మాత్రమే మరుగుదొడ్లు లేనివిగా గుర్తించారు. అయితే అందులో 100 దరఖాస్తులను తిరస్కరించారు. 1080 మరుగుదొడ్లను నిర్మించడానికి ఇంత సమయం తీసుకున్నారు. 100 మరుగుదొడ్ల నిర్మాణం రెండవ స్టేజీలో ఉండగా, 50 మాత్రమే ప్రారంభించలేదని వెల్లడిస్తున్నారు. అధికారుల పొంతన లేని సమాధానాలపై నమ్మకం లేక కలెక్టర్ శ్వేతామహంతి పట్టణంలో ఇంకా ఏ కుటుంబానికి మరుగుదొడ్డి లేదో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపట్టాలని ఆదేశించారు. దీంతో ప్రతి ఇంటికి తిరిగి సర్వే చేస్తుంటే మరుగుదొడ్లను నిర్మించుకోని వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. ఇప్పటికే మరో 260 ఇళ్లను గుర్తించినట్లు సమాచారం. దీంతో మున్సిపల్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

హామీలకే పరిమితమైన టీఆర్ఎస్ ప్రభుత్వం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి


కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రనాథ్‌రెడ్డి

ఆత్మకూర్: నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తయినా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మండల కార్యవర్గ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదని, దళితులకు మూడు ఎకరాల భూమి.. ఎక్కడా అమలు చేయలేదు. కేజీ టూ పీజీ విద్య, డీఎస్సీ నోటిఫికేషన్, ఉద్యోగ నియామకాలు, ప్రస్తుతం గొర్రెల పెంపకం వంటి పథకాలను అమలు చేస్తామని అక్కడక్కడ అమలు చేస్తూ రాష్ట్రం అంతట ఇచ్చినట్లుగా ప్రచారం చేసుకుంటున్నాడని ఆయన విమర్శించారు. ఆత్మకూర్‌లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలన్ని ఒక దాని వెనుక ఒకటి తరలిస్తున్నా ఎవరూ పట్టించుకోవవడం లేదని అన్నారు. అదే విధంగా రోడ్డు విస్తరణ చేపట్టి మండల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నా స్వార్థ రాజకీయ నాయకులు వారి ప్రయోజనాల కొరకు విస్తరణ పనులు చేపట్టకపోవడంతో ఆత్మకూర్ మండల అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగభూషణంగౌడ్, మనివర్ధన్‌రెడ్డి, కోట్ల వెంకటేష్, శివశంకరప్రసాద్, ఆనంద్, బోరింగ్ శ్రీను, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ కాలువను సందర్శించిన ఎమ్మెల్యే చిట్టెం

భూత్పూర్ కాలువను పరిశీలిస్తున్న చిట్టెం


అమరచింత: భూత్పూర్ రిజర్వాయర్ నుంచి అమరచింత పెద్ద చెరువుకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్ కాలువను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. కాలువ పనులలో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అదే విధంగా మండల పరిధిలోని పాంరెడ్డిపల్లి గ్రామం దగ్గర ఉన్న బ్రిడ్జిని ఇంత వరకు ఎందుకు పూర్తి చేయలేదని గుత్తేదారున్ని ప్రశ్నించారు. వెంటనే బ్రిడ్జిని పూర్తి చేసి ప్రజల సౌకర్యాలను తీర్చాలని ఆయనన్నారు. టీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఎస్‌ఏ. రాజు, పట్టణ అధ్యక్షుడు గోపి, రమేష్, రవి, రాజేష్, టీఆర్ఎస్ నాయకుడు కార్తీక్ ఉన్నారు.

అయిజ చేనేత కార్మికుడికి సన్మానం



చేనేత కార్మికుడిని సన్మానిస్తున్న కేటీఆర్

అయిజ: జోగుళాంబ గద్వాల జిల్లా చేనేత ఉత్తమ కార్మికుడిగా ఎంపికైన రమేష్ చేనేత జౌళి శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా సన్మానం, ప్రశంసలు అందుకున్నారు. చేనేత చీరల తయారీలో నైపుణ్యం, రూపకల్పనలో కొత్తదనంతో కూడిన చీరలు తయారు చేయటంతో చేనేత ఉత్తమ కార్మికుడిగా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో చేనేత జౌళి శాఖ మంత్రి ఆయనను సన్మానించారు.

ఆలయాల సంప్రోక్షణ


ఆలయాన్ని శుద్ధి చేస్తున్న అర్చకులు

అలంపూర్: అలంపూర్‌లో ఆలయాలను అర్చకులు సంప్రోక్షణ చేశారు. సోమవారం రాత్రి చంద్రగ్రహణం ముగిసిన తర్వాత మంగళవారం ఉదయం ఐదవ శక్తిపీఠం శ్రీజోగుళాంబదేవి, బాలబ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలను అర్చకులు నీటితో సంప్రోక్షణ చేశారు. అనంతరం అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దైవదర్శన సౌకర్యం కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ, త్యాగరాజు శర్మ, ఆలయ సిబ్బంది శ్రీనివాసులు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బతుకులు మార్చండి

నాగర్‌కర్నూల్ అర్బన్: తెలంగాణ ప్రజల బతుకులను బంగారు మయం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము భరత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ భవనంలో నిర్వహించిన తాలూకా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నోరుతెరిస్తే బంగారు తెలంగాణ అంటూ ఉపన్యాసాలకు పరిమితం అవుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి గత ప్రభుత్వాల పాలనకు భిన్నంగా అభివృద్ధి సాధిస్తామని చెప్పి తీరా ఆచరణలో కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేక చేతులెత్తేశారని విమర్శించారు. కోటి ఎకరాలకు నీరందిస్తామని, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరిస్తామని, ఇంటికో ఉద్యోగం, పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూంలు, దళితులకు మూడెకరాల భూమి, హామీలను ఇచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇంత వరకూ సాధించింది ఏమీ లేదని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నేతలు చెన్నదాసు, పరమేష్, అర్జున్, నరేష్ జానకిరామ్, ఊశన్న రాముడు, రమేష్, బాలస్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కంచిరావుపల్లి ఉపాధ్యాయుడికి సౌత్ ఇండియా సర్టిఫికెట్


రాములు

వనపర్తి: జిల్లా పరిధిలోని శ్రీరంగాపురం మండలం కంచిరావుపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాములుకి బెంగుళూరు రీజినల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ సౌత్ ఇండియా సర్టిఫికెట్ ఇచ్చినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపాడు. బెంగుళూరులో ప్రతి ఏటా ఆంగ్ల ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరం ఉంటుందని, అయితే గత సంవత్సరం వనపర్తి జిల్లా నుంచి తానొక్కడే వెళ్లగా వారు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినందుకు గానూ తనకు ఈ అవార్డు వచ్చిందని ఆయన తెలిపారు. రాములుకు సర్టిఫికెట్ రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు అభినందనలు తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా

దేవేందర్ భుక్యా, రిలేషన్‌షిప్ మేనేజర్


మాట్లాడుతున్న రిలేషన్‌షిప్ మేనేజర్ దేవేందర్ భుక్యా

ఉండవల్లి : విద్యార్థుల భవిష్యత్తుపై భరోసా కల్పించడమే టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్‌నాలెడ్జ్) లక్ష్యమని టాస్క్ ఉమ్మడి జిల్లాల రిలేషన్‌షిప్ మేనేజర్ దేవేందర్ భుక్యా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలో విశ్వశాంతి డిగ్రీ కళాశాలలో టాస్క్‌పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 2014 తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన పటి నుంచి టాస్క్ కార్యచరణ వేగవంతం చేసిందని ఇది రాష్ట్ర ప్రభుత్వ ఐటీఅండ్‌సీ మంత్రిత్వ శాఖ కేటీఆర్ మంత్రి పరిధిలో కార్యకలాపాలు సాగిస్తుందని అన్నారు. దీని ద్వారా డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదలుకుని బిటెక్, పీజీ పూర్తైన అన్ని స్థాయి విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగు పరుస్తుందని అన్నారు. ఉద్యోగ నియమకాల ఇంటర్వ్యూలో తలెత్తే సమస్యలు, కెరీర్ గైడెన్స్, లైఫ్ స్కిల్స్‌పై తర్ఫీదు ఇస్తుందని అన్నారు. దీని ద్వారా విద్యార్థులలో ఆలోచన శక్తి పెరుగుతుందని అన్నారు. టాస్క్ విద్యార్థులకు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు మధ్య వారధిగా ఉంటుందని అన్నారు. అనంతరం ది విశ్వశాంతి విద్యాసంస్థల కరస్పాండెంట్ మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ జోగుళాంబగద్వాల జిల్లాలో డిగ్రీ కాలేజీలలో టాస్క్‌లో సభ్యత్వం కలిగింది ఒక్క విశ్వశాంతి డిగ్రీ కళాశాల మాత్రమేనని, అన్నారు. టాస్క్ టీం ఇచ్చే 15రోజుల శిక్షణకు క్రమం తప్పకుండా హాజరై వాటిని అనుసరించి భవిష్యత్తుపై భరోసాను ఏర్పర చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రామిరెడ్డి, ప్రిన్సిపాల్ కోటేశ్వర్, సునీల్‌కరుణాకర్ ఉన్నారు.

గ్రామీణ వైద్యులను

దాడులతో భయపెట్టడం సరికాదు

- గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ
- వైద్య సేవలో గ్రామీణ వైద్యులే కీలకం
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

గద్వాలటౌన్: గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలను దాడులతో భయపెట్టడం సరికాదని ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. తెలంగాణ గ్రామీణ వైద్య సేవకుల సంఘం గద్వాల జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీల సమావేశంలో ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడారు. గతంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గ్రామీణ వైద్యులకు తగిన శిక్షణ ఇచ్చి, ధృవపత్రాలు అందజేసేందుకు నిర్ణయం తీసుకున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలకు తగిన శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తపాలకృష్ణవేణి, జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు వి.బ్రహ్మారెడ్డి, తెలంగాణ మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ జి.నాగేంద్రగౌడు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునప్ప, తెలంగాణ గ్రామీణ, పట్టణ వైద్యుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రజినీకాంత్ రావుసూరే తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే గ్రామీణ వైద్యులకు శిక్షణ

గద్వాలటౌన్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే గ్రామీణ, పట్టణ వైద్యులకు తగిన శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీల జేఏసీ చైర్మన్ వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గ్రామీణ, పట్టణ వైద్యుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్షరాస్యత పరంగా అత్యంత వెనుకబడి ఉన్న గద్వాల జిల్లాలో గ్రామీణ ప్రజలు వైద్య అవసరాల కోసం ఆర్ఎంపీ, పీఎంపీలపైనే ఆధారపడుతుండగా, ఇటీవల వారిపై అధికారులు దాడులకు దిగడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. పరిమితి దాటి రోగులకు కుట్లు వేయటం, ఆపరేషన్లు చేయటం వంటివి చేయడాన్ని తాము సమర్థించబోమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందించే వారికి శిక్షణ ఇచ్చి ప్రభుత్వ పరంగా ధృవపత్రాలు అందేలా కృషి చేస్తానన్నారు. సమావేశంలో తెలంగాణ గ్రామీణ పట్టణ వైద్యులు ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీఎండీ తాహేర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రజనికాంత్ రావుసూరే, ప్రధాన కార్యదర్శి మురళీశ్రీనివాస్, హన్సేన్, ఎస్టీ శంకర్, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

గద్వాలఅర్బన్: రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సీఐ టీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జిల్లా జనరల్‌బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరి మితమై యున్నదని ఎద్దేవ చేశారు. ఉద్యోగ కార్మికుల హక్కుల అమలుకోసం పోరాడుతున్న కార్మికులు, ప్రజా సంఘాలపైన నిర్బంధం మోపి ప్రశ్నించే గొంతులను నొక్కింప చేస్తున్నారని అన్నారు. ఎక్కడ కార్మికులు, ప్రజలు సంఘటితంగా పోరాటాలు చేస్తారో అక్కడ సమస్యలు పరిష్కారం కోసం ప్రభు త్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. ఇప్ప టికైనా పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంట్రా క్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెం ట్ చేసి స్కీం వర్కర్లను ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. అసంఘటిత రంగ కార్మి కులకు సామాజిక భద్రత ఉపాధి గ్యారంటీ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. వీటి అమలు కోసం సంఘటితంగా కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎ.వెంక టస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నర్సింహా, ఎల్‌విసి తారనాథ్, వేణు, లక్ష్మీ, రాములు, వెంకటేష్, అంజి, జయన్న, సత్యన్న, విజయ్, ఉప్పేరునర్సింహా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలుపుతున్న కార్మికులు

వనపర్తి: ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండు చేస్తూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ వర్కర్స్ మంగళవారం వనపర్తిలోని మరమ్మత్తు కేంద్రం ముందు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. విద్యుత్ శాఖలో పనిచేసే కార్మికులను రెగ్యులర్ చేసినట్లుగానే ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ వర్కర్లను కూడా పర్మినెంట్ చేయాలని చేపట్టిన సమ్మె 9 వ రోజు కొనసాగింది. కాగా సమ్మెకు ఐక్య వాల్మీకి బోయ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఉమ్మల్ల రాములు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇన్నాళ్ల చాలీచాలని జీతాలతో పని చేసామని ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా వీరి శ్రమను గుర్తించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో కార్మికులు రమేష్, మౌలాలి, ఖలీల్, జగదీష్, జనార్దన్ రెడ్డి, ఇమ్రాన్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhrajyothy
మీ గ్రామంలో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

పెబ్బేరు	98662 45233
శ్రీరంగాపురం /పెబ్బేరురూరల్	94400 93014
వీపనగండ్ల	90007 63414
పాన్‌గల్	99480 07242
చిన్నంబావి	98499 28522
గోపాల్‌పేట(రేవల్లి)	94407 66142

ట్రాన్స్‌కో జర దేకో



సూగురులో కంపచెట్ల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫారం

● సూగురులో అధ్వానంగా విద్యుత్ వ్యవస్థ ● లో ఓల్టేజ్‌తో ప్రజల అవస్థలు
● ప్రశ్నించిన ప్రజలపై కేసులు

పెబ్బేరు రూరల్: ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని సూగురు గ్రామంలో దాదాపు 40ఏళ్ళ క్రితం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో స్థంభాలు ఏర్పాటుతో పాటు ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి నేటి వరకు ట్రాన్స్‌ఫార్మర్లకు ఆన్ ఆఫ్ స్వీచ్‌లు, చుట్టు కంచె లేకపోవడంతో పాటు కంపచెట్లు పెరిగి పెద్దగా అయ్యాయి. ట్రాన్స్‌ఫార్మర్లకు ఆన్ ఆఫ్ స్వీచ్‌లు లేకపోవడంతో విద్యుత్ సిబ్బంది, అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని పని చేస్తున్నారు. ఒక్కోసారి సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో వారు ట్రాన్‌ఫార్మర్ వద్ద ఆన్‌ఆఫ్ చేయడానికి భయానికి గురవుతున్నారు. దీనికి తోడు కంపచెట్లు వీపరీతరంగా పెరిగాయి. వాటి వద్ద చెత్తచెదారం ఉండడం వల్ల ఒక్కొక్కసారి కరెంటు సరఫరా జరిగి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఏళ్ళ తరబడి పరిస్థితి ఇలానే ఉంది. గ్రామంలో సబ్‌స్టేషన్ ఉన్న లోఓల్టేజీ గ్రామంలో మోటర్లు, ఫ్యాన్లు, టీవీలు కాలిపోతున్నాయి. దీంతో పాటు గ్రామపంచాయితీ మోటర్లు తరుచు కాలిపోతుంటాయి. ఒకేరోజు మూడు మోటర్లు కాలిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయి. తాగునీటి పథకం మోటర్లు కాలిపోతుండడంతో గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపు 40ఏళ్ల క్రితం వేసిన స్థంభాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకొని కిందపడిపోయే ప్రమాదం ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదు. బిల్లులు మాత్రం ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. గతంలో విద్యుత్ అధికారులను తీవ్రస్థాయి ప్రతిఘటించారు. దీంతో ప్రజలపై పోలీసు కేసులు పెట్టారు. ఇప్పటికి ఆరుగురు కోర్టుకు తిరుగుతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, ట్రాన్స్ ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న విద్యుత్ వ్యవస్థకు బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు.


సమస్యలు పరిష్కరిస్తాం



సూగురులో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కంచె ఏర్పాటుతో పాటు ఆన్, ఆఫ్ స్వీచ్ ఏర్పాటు చేస్తాం. పాత స్థంభాలను తొలగించి కొత్తస్థంబాలు ఏర్పాటు చేయడంతో పాటు లోవోల్టేజీ లేకుండా చేస్తాం.

● ప్రదీప్‌గౌడ్ ఏఐ, పెబ్బేరు

ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు



గ్రామంలో విద్యుత్ సమస్యలపై తాను నాలుగేళ్ళ నుంచి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోరని విద్యుత్‌లో ఓల్టేజీ వల్ల మోటర్లు తరుచు కాలిపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడుతుంది. ఇప్పటికైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. దీంతో పాటు చెరుకు తోట బీసీ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ స్థంబాలు వైర్లు ఇంత వరకు ఏర్పాటు చేయలేదు.

● రాజశేఖర్, సర్పంచు, సూగురు

టీటీడీలో వీపనగండ్ల భజన పరుల కచేరి

వీపనగండ్ల: మండల కేంద్రానికి చెందిన చెన్నకేశవ భజన మండలి వారు సోమవారం రాత్రి టీటీడీలో గాన కచేరి నిర్వహించారు. ప్రతి సంవత్సరం టీటీడీ దేవస్థానం నుంచి గాన కచేరి కోసం పిలుపు అందుతుందని అందులో భాగంగానే గత రెండు రోజులుగా గాన కచేరి నిర్వహించడం జరిగిందని భజన మండలి సభ్యులు నాగిరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తెలిపారు. గాన కచేరి చేసిన వారిని టీటీడీ వారు సన్మానించి ఉచిత దర్శణం కల్పిస్తారు. రవాణా ఖర్చులు అందించి పంపించినట్లు తెలిపారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

పాన్‌గల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని చింతకుంట ప్రాథమిక పాఠశాలలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రార్థన చేయించారు. అనంతరం పాఠశాల రికార్డులను, ఎస్‌ఎంసీ కమిటీ పని తీరును పరిశీలించారు. మధ్యాహ్న భోజన వివరాలను పాఠశాల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన సర్పంచు

పెబ్బేరురూరల్: మండలంలోని సూగూరు గ్రామంలో గ్రామసర్పంచు రాజశేఖర్‌గౌడ్ సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధులలో ఈ పనులు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బస్టాండ్ ప్రాంతంలో వర్షపు నీరు ఆగటంతో ఆ ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణం చెప్పటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కేశపాగ ప్రకాష్, పంచాయతీరాజ్ ఏఈ నితీష్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్, బుచ్చన్నయాదవ్, నర్సింహ్మాయాదవ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సమయానికే బస్సులు నడపాలి

వీపనగండ్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయానికి బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆది ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, కళాశాలకు ఆలస్యంగా వెళ్లడం వల్ల మొదటి క్లాస్‌లో జరిగే సబ్జెక్టులో వెనకబడిపోతున్నామన్నారు. సాయంత్రం వేళ్లల్లో ఇంటింటికి వెళ్లడానికి సంపత్రావ్ పల్లి, గోపల్‌దిన్నె, గోవర్ధనగిరి గ్రామాలకు బస్సులు లేక ఖాళీనడకన వెళ్లాల్సి రావడంతో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు.

పెచ్చులూడిన తహసీల్దార్ కార్యాలయం

● తృటిలో తప్పిన ప్రాణాపాయం



పెచ్చులూడిన తహసీల్దార్ కార్యాలయం

పాన్‌గల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఒక్కసారిగా భవనం పెచ్చులూడడంతో అధికారులు, ప్రజలు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. వారు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని పాత పోలీసుస్టేషన్ భవనంలో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయంలో రాత్రి కురిసిన వర్షానికి అధికారులు విధులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా పెచ్చులూడి పడడంతో అధికారులు బయటికి పరుగులు తీశారు. తృటిలో ప్రాణాపాయం తప్పిందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నూతన భవనం మంజూరు చేసి అధికారులకు, మండల ప్రజలకు సౌకర్యం కల్పించాలని మండల వాసులు కోరారు.

హరితహారంలో ఔషధ మొక్కలకు ప్రాధాన్యతా ఇవ్వాలి



ఔషధ మొక్కలు స్వీకరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

పెబ్బేరు: హరితహారంలో భాగంగా కార్యాలయాలు, పొలాల గట్ల వద్ద ఔషద మొక్కలు నాటడానికి ప్రాధాన్యత ఇవ్వాలని మార్కెట్ కమిటి చైర్మన్ బుచ్చారెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం నాటెల్లి వద్ద ఉన్న మానవతా విశ్వవిద్యాలయం నుంచి ఔషద మొక్కలు, షిడ్ బాల్స్ మొక్కలను తెచ్చి మార్కెట్ యార్డులో నాటారు. ఔషధ మొక్కల వల్ల మానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా కార్యాలయాల వద్ద రద్దీగా ఉండే ప్రదేశాలలో ఔషధ మొక్కలు నాటితే ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మొక్కలు నాటిన అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చారెడ్డికి బ్రహ్మకుమారి సోదరీలు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉత్తమ రైతు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, నాగరాజు గౌడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి రైతు సమగ్ర సర్వే

పాన్‌గల్: మండలంలోని రేమద్దుల, నిజామాబాద్ గ్రామాలలో రైతుల ఇంటింటి సమగ్ర సర్వే రెండవ రోజు కొనసాగింది. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ చక్రపాణి తెలిపారు. గ్రామాలలో రైతుల వ్యవసాయ స్థలాలను పరిశీలించేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతు సమగ్ర సర్వేను ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులకు పూర్తి సమాచారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ బల్‌రాంనాయక్, వీఆర్‌వోలు చంద్రశేఖర్, లాలయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర : ఫిదా

పెబ్బేరులో కూరగాయల ధరలు

కిలోకు.. రూ.లలో..



టమాట	60	పచ్చిమిర్చి	80
కాకరకాయ	40	ఉల్లిగడ్డ	15
ఆలుగడ్డ	40	బెండకాయ	40
క్యారెట్	30	క్యాబేజీ	30
బీట్‌రూట్	30	దొండకాయ	30
చెవులకాయ	40	బీరకాయ	30
వంకాయ	40	బీన్స్	40

పానగల్ మండల సమాచారం

తహసీల్దార్	- 9000101530
ఎంపీడీవో	- 8008901096
ఎంఈవో	- 9866536398
వ్యవసాయాధికారి	- 7288894329
పీఆర్ఏఈ	- 9553523998
ఏపీఎం	- 8790990703
ఎస్సై	- 9440795723
కస్తూర్బా ఎస్‌వో	- 8008301035
వార్డెన్ పాండు	- 9440196293
ఏఈ	- 9440813505

ఇంటర్వ్యూ

సాదాబైనామాలు పూర్తి

● బి. పరమేష్, వీఆర్‌వో సూగురు



పెబ్బేరు రూరల్: సూగురు గ్రామంలో సాదా బైనామాలు పూర్తి చేశాం. వాటిని ఆన్‌లైన్‌లో ప్రోసిడింగ్ నమోదు చేస్తున్నట్లు సూగురు వీఆర్‌వో బి. పరమేష్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

రైతులకు పాస్‌బుక్‌లు ఇస్తున్నారా..?

పాస్‌బుక్‌లు కావాల్సిన రైతులకు పంపిణీ చేస్తున్నాం.

రెవెన్యూ ఇంటింటి సర్వే జరుగుతుందా..?

ఎంపికైనా గ్రామాలలో రెవెన్యూ సర్వే జరుగుతుంది.

రైతు సమగ్ర సర్వే ఎంత వరకు వచ్చింది?

వ్యవసాయ అధికారులు చేస్తున్న సమగ్ర సర్వే పూర్తి దశకు వచ్చింది.

ఖరీఫ్‌లో మీ గ్రామంలో ఏఏ గ్రామంలో ఏఏ పంటలు వేశారు.?

సూగురు శివారులో మిర్చి, పత్తి, కందులు, మినుములు, వరి పంటలు వేశారు.

సంఘం నూతన కమిటీ ఎన్నిక

పెబ్బేరు: మత్స్య సహకార సంఘం నూతన కమిటీ మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోనెల బాలయ్య, ఉపాధ్యక్షుడిగా కటిక మహేష్, కార్యదర్శిగా పెద్ద కురుమూర్తి, డైరెక్టర్లుగా భీముడు, మహేష్, బుచ్చన్న, తిరుపతయ్య, లక్ష్మయ్య, శ్రీను, చిన్నఎల్లయ్య, ఎల్లయ్య, 11 మందిసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మారని బతుకులు



పాలెం గ్రామానికి వచ్చిన కుంచే ఎరుకలి సభ్యులు పిల్లలు

- ఊరి బయట డేరలే నివాసాలు
- వెంట్రుకలే జీవనాధారం
- అందనీ సంక్షేమ పథకాలు
- అందరిచే తప్పని చివాట్లు
- ప్రభుత్వాల గుర్తింపునకు నోచుకోని కుంచే ఎరుకలి కులస్థులు

కొత్తకోట: 70 ఏళ్ళ స్వాతంత్ర్య కాలంలో ధనవంతులు పెటుబడిదారులుగా, పేదలు నిరుపేదలుగా మార్చిన పాలకులు సంచారజీవులకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన క్షేత్రస్థాయిలో అమలు చేసిన దఖాలాలు లేవు. దేశ ప్రజల బతుకుల్లో మార్పులు తీసుక వస్తామనీ గద్దెనెక్కిన నాయకులు అవీనితి, అక్రమాలు, బంధుప్రీతితో సంపదను కొల్లగోట్టుతున్నారు. చేసుకొవడానికి పని, ఉండడానికి ఇండ్లు లేక బతుకుదేరువు కొసం సంచారం చేస్తు బతుకుతున్న సంచారజీవుల బతుకుల్లో వెలుగులు నింపే కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపట్టకపోవడం దురదృష్టకరం. గుంటూరు జిల్లా దాచేపల్లి గ్రామానికి చెందిన కుంచే ఎరుకలి కులస్థుల 20 కుటుంబాలు 30 ఏళ్ళ కిందట పెబ్బేర్ మండలం చెలిమిల్ల గ్రామానికి వలస వచ్చారు. చెలిమిల్ల గ్రామస్థులుగా ఆధార్ కార్డులను తీసుకున్నారు. బతుకుదెరువు కోసం ఆడవారు, చిన్న పిల్లలు గ్రామాలల్లో వెంట్రుకలు సేకరిసుంటారు. మగవారు, యువకులు వాగు, వంపుల్లో పిట్టలను పట్టుకొచ్చి అమ్ముతుంటారు. వృద్ధులు డేరాల వద్ద పిల్లలను ఉంచుకుంటున్నారు. అలాగే పిల్లలు అన్నం కోసం ఊర్లో తిరిగి పెట్టించుకుంటూ దుర్భర జీవితం తడుపుతున్నారు.

గుర్తింపు లేకుండా చేస్తున్న సంచారం ...

బతుకుదెరువు కొసం గ్రామాలు పట్టుకొని సంచారం చేస్తున్న కుంచే ఎరుకలి కులస్థులకు సొంత గ్రామంతో పాటు నివాసం ఉంటున్న చోట గుర్తింపు లేకుండా పొతుంది. చెలిమిల్ల గ్రామంలో ఆధార్ కార్డులు తీసుకున్న ఎర్ర నాగన్న ఈశ్వరమ్మల కొడుకులు వారి పిల్లలు, మనుమలు, మనుమరాండ్లు 65 మంది సభ్యులు గత ఆరు నెలల కిందట తిర్మాలాయపల్లికి బతుకు దెరువు కోసం సంచారం వచ్చారు. అక్కడ నాలుగు నెలలు ఉండి మళ్ళీ పాలెం గ్రామానికి వచ్చారు. ఇక్కడ ఎప్పటిలాగే ఆడవారు వెంట్రుకలు, పెద్దలు పిట్టలు, ముసలి, పిల్లలు డేర వద్దనే ఉంటున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి వలస వచ్చిన స్థిర నివాసంగా ఉన్న పెబ్బేర్ మండల చెలిమిల్ల గ్రామస్థులుగా గుర్తించి పింఛన్, ఇండ్ల స్థలాలు ఇచ్చి అదుకోవాలని కోరుతున్నారు.

30 ఎళ్లుగా ఇక్కడనే ఉంటున్నాం ..



30కిందట స్వంత గ్రామాన్ని వదిలి వచ్చాం. ఇక్కడనే ఆధార్, రేషన్ కార్డులు గతంలో తీసుకున్నాం. చెలిమిల్లలో భృతి లేని కారణంగా ఇతర గ్రామాలకు పిల్ల పాపలతో వసల వెల్తున్నాం. అక్కడ పడే కష్టాలు ఎవరికి చెప్పుకున్న తిర్చడం లేదు. సానుభూతి వ్యక్తం చేసే వారు ఉన్న సహకరించే వారు లేరు.

● సవరమ్మ, సంచారజీవి

స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తే బాగుండే ...



మేము స్వగ్రామంగా చెప్పుకుంటున్న చెలిమిల్లలో స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టిస్తే బాగుండూ. తాతా, అవ్వ ముసలి వారు అయ్యారు. వలస తీసుకెళ్ళాకుంటే అక్కడ మంచి చెడలు ఎవరు చూసుకోరు. తీసుకెల్తే వీరికి సేవలు చేయడానికి డేర వద్దనే ఉండాల్సి ఉండి. ముసలోల్లకు వృద్ధాప పించను ఇంపించాలి.

●వెంకటేష్ సంచారజీవి, పాలెం

సరస్వతీ పుత్రికకు సన్మానం



లహరిని సన్మానిస్తున్న గ్రామస్థులు

మదనాపురం: జాతీయ స్థాయి నీట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి హైదరాబాద్‌లోని ఉస్మానియాలో మెడికల్ సీటు సంపాధించిన సరస్వతీ పుత్రికను గ్రామస్థులు సన్మానించారు. మం డలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన లహరి మెడికల్ ఎంట్రెన్స్‌లో అత్యుత్తమ ర్యాంకు సాధించి ఉచితసీటును సంపాధించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మంగళవారం గ్రామస్థులు స్థానిక పాఠశాలలో విద్యార్థినీని, తల్లిదండ్రులను సన్మానించారు. భవిష్యత్‌లో కార్డియాలజిస్టునై గ్రామస్థులకు ఉచిత సేవ నందిస్తానని తెలిపింది. లహరి తల్లిదండ్రులు నాగరాజు, యశోద, టీకే. కురుమన్న, గోపాల్ యాదవ్ , ఎస్. గోపాల్‌టీచర్,నాగశేషు, జానయ్యశీను, డీలర్‌వినోద్, హెచ్‌ఎం చంద్రశేఖర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వినతి

అమరచింత: మండలకేంద్రంలోని బీసీ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గద్వాల నుంచి అమరచింత సబ్‌స్టేషన్‌కు వచ్చిన కనెక్షన్ హైపర్ వైర్లు ఇండ్లపైనే చేతికి అందే ఎత్తులో ఉన్నాయని, వాటిని తొలగించాలని సంబంధిత ఏఈ, ఏడీల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడం లేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు అందజేసిన వారిలో విష్ణు, రమేష్, రఘు, కాలనీవాసులు, రాజు, శేఖర్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

రేషన్ షాపులపై విజిలెన్స్ అధికారుల దాడులు

పెద్దమందడి: మండల పరిధిలోని మోజర్ల, వెల్టూర్, గట్లఖానాపూర్ గ్రామాల్లో రేషన్ షాపులపై మంగళవారం మంగళవారం విజిలెన్స్ సీఐ శ్రీదర్, వనపర్తి ఎన్స్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. మూడు రేషన్ షాపులలో బియ్యం నిల్వలు, అమ్మకాల రికార్డుల సరిగా లేకపోడంపై ఆ షాపులను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. దుకాణంలో స్టాక్ రికార్డులను సరిగా నిర్వహించలేదని వెల్టూర్ విజయ్‌కుమార్ రేషన్ షాపులో 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం తేడాలున్నాయని అలాగే గట్లఖానాపూర్‌లో రేషన్‌షాపులో 9 క్వింటాళ్ల బియ్యం అక్రమంగా ఉండ డంతో మూడు షాపులను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. ఇంటి దగ్గర ఉంచడంపై డీలర్లపై ఆగ్రహం వ్యక్త ం చేస్తూ శాఖపరమైన చర్యలను తీసుకుంటామని విజిలెన్స్‌అధికారులు తెలిపారు. దాడుల్లో వనపర్తిఏఎస్సై రాజేందర్, పెద్దమండడి ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీనందకిశోర్‌లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మదనాపురం: సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సయ్యద్‌నిసార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరిగింది. ముగ్గురు విద్యార్థులకు దంత సమస్యలు ఉన్నందున ఆత్మకూర్‌కు, ఒకరికి మూర్ఛ రోగం ఉండటం వలన మహబూబ్‌నగర్ ఆసుపత్రికి పంపించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దోమల భారినుంచి దోమ తెలరను వాడాలని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ షంషునిషా బేగం, ఏఎన్‌ఎం చిలుకమ్మ, హెచ్‌ఎం భాస్కర్‌సింగ్, ఉపాధ్యాయులు జయసింహారెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళాశాలను ఏర్పాటు చేయాలని నిరాహార దీక్ష

అమరచింత: నూతనంగా ఏర్పడ్డ అమరచింత మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని బీజేవైఎం ఆధ్వర్యంలో పాతబస్టాండ్ చౌరస్తాలో ఒక్క రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణంగౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మేర్వ రాజులు హాజరై వారు మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన అమరచింత మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రతి ఏటా 500లకు పైగా విద్యార్థులు పదవ తరగతి పాసై ప్రైవేటు కళాశాలలకు వెళ్తున్నారని కొందరు చదివించే స్తోమత లేక విద్యార్థులను చదువు మధ్యలోనే ఆపివేస్తున్నారని వారన్నారు. నూతనంగా ఏర్పాటైన మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కళాశాలలో చదివే వీలు ఉంటుందని ప్రజా ప్రతినిధులు గుర్తించి జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వారు ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల నాయకులు ప్రవీణ్‌సాగర్, బీజేపీ మండల అధ్యక్షులు విజయ్‌యాదవ్, మహేందర్‌రెడ్డి, తాటికొండరమేష్, సత్యనారాయణ, అశోక్, విశ్వప్రకాష్, నరసింహ్మాగౌడ్, నరాలనారాయణ తదితరులు ఉన్నారు.

'పోరాటాలతోనే హక్కుల సాధన'

కొత్తకోట: సీఐటీయూ నిరంతర కార్మికుల కోసం పోరాటాలు చేస్తూ హక్కులు సాధించుకోవడం జరిగిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మండ్లరాజు అన్నారు. మంగళవారం సీఐటీయూ మండల సమావేశం స్థానిక పాత జూనియర్ కళాశాలలో జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్మికులకు టీ ఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటు వంటి హామీలను అమలు పర్చాలని అన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్‌ఐ మరియు డబుల్ బెడ్‌రూంను వెంటనే మంజూరు చేయాలన్నారు. ఆశ వర్కర్లకు రూ. 6వేల వేతనం పెంచుతున్నట్లుగా ప్రకటించిన సీఎం కేసీఆర్ మూడు నెలలు కావస్తున్నా అమలు నోచుకోవడం లేదు. 12న తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్య వేధిక సభ టీమాస్ ఫోరం వనపర్తిలో జరుగును, కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. బొబ్బిలినిక్సన్, వనజ, బాగ్య, సంతోషమ్మ, సావిత్రి, కురుమయ్య, తస్లీమ్, చంద్రకళ, మంజుల పాల్గొన్నారు.

సినిమా గైడ్



పరమేశ్వరి: ఫిదా
భవాని : జయదేవ్
శ్రీదేవి : మాయమాల్
ఆత్మకూర్‌హైటెక్: ఫిదా

కొత్తకోటలో కూరగాయల ధరలు

కిలోకు.. రూ.లలో..



టమాట	60	వంకాయ	40
కాకరకాయ	60	పచ్చిమిర్చి	80
ఆలుగడ్డ	30	ఉల్లిగడ్డ	16
క్యారెట్	80	బెండకాయ	40
బీన్స్	80	క్యాబేజి	40
బీట్‌రూట్	60	దొండకాయ	40
చెవులకాయ	50	బీరకాయ	60

మదనాపురం మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	- 9100904738
గిర్దావర్	- 9848464658
ప్రభుత్వ వైద్యశాధికారి	- 9703810854
పశువైద్యాధికారి	- 7702771305
ఎస్సై	- 9652075545
రైల్వే స్టేషన్	- 8545-224147
ఎంపీడీవో	- 8008901095
వ్యవసాయాధికారి	- 7288894323
సీఐ	- 9440795737
ఏఈ పంచాయతీరాజ్	- 9440786555
ఏఈ విద్యుత్	- 9440813499

ఇంటర్వ్యూ

ఈత వనాలు పెంచడానికి ప్రత్యేక చర్యలు

● నర్సింహులు అబ్కారీ ఎస్సై, కొత్తకోట



కొత్తకోట: ప్రభుత్వ భూముల్లో ఈత వనాలను పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కొత్తకోట, పెద్దమండడి అబ్కారీ ఎస్సై నరసింహ్మలు మంగళవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

గత ఎడాది నాటిన మొక్కల పరిస్థితి ఏంటి....?

గత ఎడాది సర్కిల్ పరిధిలో 46 వేల ఈత మొక్కలను నాటాం. సంరక్షణ సక్రమంగా లేక పొవడంతో కొన్ని ఎండి పోయావి. మరికోన్ని ముళ్ళ కంప చెట్ల మధ్యన పెరగడం లేదు.


ఎంత మందికి పునరావాసం కల్పిస్తున్నారు.....?

రెండు మండలాల్లో సారా తయారీ, అమ్మకంపై ఆధారపడిన 49 కుటుంబాలను గుర్తించాం. మొద టగా 16 మంది (కొత్తకోటలో 13, పెద్దమండడి 3) ఎస్టీలకు రెండు లక్షలు పునరావాసంకై అందజేశాం.

నగదు ఇస్తున్నారా ... ఉపాధి మార్గం చూయిస్తున్నారా....?

నగదు ఎవ్వరికి ఇవ్వడం లేదు. అందరికి పునరావాసంగా ఆవులు, గెదెలు, గొర్రెలు కొనుగోలు చేసి ఇచ్చాం. కిరాణం పెట్టు కొంటామంటే నిత్యవసర వస్తువులు తీసుకోచ్చే పెద్ద దుకాణందారునికి షరతులతో విడతల వారిగా చెక్కులు ఇవ్వడం జరుగుతుంది.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 5, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పెద్దాసుపత్రి ప్రక్షాళన

- దుమ్మా కొట్టిన సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం
- సూపరింటెండెంట్, ఆర్ఎంఓలపై వేటు

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ప్రక్షాళనకు కలెక్టర్ ఇ.శ్రీధర్ శ్రీకారం చుట్టారు. మంగళవారం ఏరియా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన నిర్వహణా లోపాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారికి హెచ్చరికలు జారీ చేశారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై సూపరింటెండెంట్‌తో సహా ఏరియా ఆస్పత్రి ఆర్ఎంఓలపై కూడా వేటు వేశారు. వారి స్థానంలో కొత్త వారిని నియమిస్తూ అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఆస్పత్రిలో కొందరు డాక్టర్లు, సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ఇటీవల వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే.



నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రి

విధుల్లో ముగ్గురే వైద్యులు

హెడ్‌నర్స్, ఏఎన్ఎమ్‌ల మధ్య వివాదం కారణంగా తమకు సరైన వైద్యచికిత్సలు అందడం లేదని గతంలో గర్భిణులు ధర్నా, రాస్తారోకో చేసిన విషయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో జిల్లా ప్రధాన ఆస్పత్రిపై దృష్టి కేంద్రీకరించిన కలెక్టర్ ఇ.శ్రీధర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ జిల్లా ఆస్పత్రిని సందర్శించిన సమయంలో 15మంది డాక్టర్లకు గాను కేవలం ముగ్గురు మాత్రమే విధుల్లో ఉన్నట్లు తేలింది. పారిశుధ్య పనులు, ఆస్పత్రి నిర్వహణ, దుప్పట్లు శుభ్రం చేయడం వంటి అంశాలను కూడా వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసర సమయాల్లో వైద్యచికిత్సలు అందించేందుకు 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన ఆదేశించారు.

సూపరింటెండెంట్‌పై వేటు

ఏరియా ఆస్పత్రి నిర్వహణ, వైద్యుల పనితీరు సక్రమంగా లేకపోవడానికి సూపరింటెండెంట్ మాలతి, ఆర్ఎంఓగా పనిచేస్తున్న నాగభూషణ్‌ల పనితీరే కారణమని గుర్తించిన కలెక్టర్ ఇ.శ్రీధర్ చర్యలకు ఉపక్రమించారు. సూపరింటెండెంట్ బాధ్యతల నుంచి డాక్టర్ మాలతిని తప్పించి రాకేష్‌ను ఇన్‌చార్జిగా నియమించారు. ఆర్ఎంఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నాగభూషణ్‌పై కూడా వేటు పడింది. ఆయన స్థానంలో వెంకటాచలంను నియమించారు. జిల్లా ఆస్పత్రిలో సిబ్బంది పనితీరును మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. డాక్టర్లు, వైద్య సిబ్బందిలో జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. రోగులపై సిబ్బంది సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని 24 గంటల పాటు షిఫ్టులవారీగా వారికి అందుబాటులో ఉండి వైద్యశాఖకు మంచిపేరు తేవాలని ఆదేశించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ కూడా ఉన్నారు.

గొల్ల, కురుమలు ఆర్థికంగా రాణించాలి

- మాచినేనిపల్లిలో గొర్ల పంపిణీలో మంత్రి జూపల్లి కృష్ణారావు



మాచినేనిపల్లిలో గొల్ల కురుమలకు గొర్లను అందిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ :గొల్ల, కురుమలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని మాచినేనిపల్లి గ్రామంలో మంగళవారం మంత్రి గొల్ల, కురుమలకు సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వారినుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గొల్ల కురుమలకు సబ్సిడీపై గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తోం దన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాలు ఆర్థికంగా రాణించాలని మంత్రి పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం రైతులకు సాగునీరు పుష్కలంగా అందిస్తోందని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికోసం కృషిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. మాచినేనిపల్లిలో 20యూనిట్ల గొర్లను పంపిణీ చేశామన్నారు. 2వ విడతలో కూడా గొర్ల కురుమలకు పూర్తిస్థాయిలో గొర్లను అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిరంజన్ రావు, జడ్పీటీసీ హనుమంత్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎక్బాల్, రహీంపాషా, కోట్ల సురేందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు బాలుడి మృతి

- చికిత్స పొందుతున్న తల్లి



పాముకాటుకు మృతి చెందిన బాలుడు చోటు

కొత్తకోట: పాముకాటుకు కొడుకు మృతి చెందగా తల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామనాంతపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన పాతిమా పాషా దంపతులు నలుగురు పిల్లలతో కలిసి సోమవారం రాత్రి అద్దె ఇంట్లో నిద్రిస్తున్నారు. మంగళవారం ఉదయం చిన్నబ్బాయి చోటు (7), తల్లి పాతిమా అస్వస్థతకు గురై నిద్ర మత్తులోనే ఉన్నారు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఇద్దరినీ కొత్తకోట ఆసుపత్రికి తరలించారు. అప్పటికే చోటు మృతి చెందినట్లు డాక్టరు చెప్పారు. నోటినుంచి నురుగు రావడంతో పాము కాటు వేసిందని భావించారు. అంతలోనే పాతిమా సైతం అస్వస్థతతో కింద పడింది. ఇద్దరికి పాము కాటు వేసి ఉంటుందని తల్లినైనా బతికించుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. గ్రామస్థుల సమాచారం మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు చోటును పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. తల్లి పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉందని తెలిసింది.

కాలువలో పసికందు మృతదేహం

నాగర్‌కర్నూల్ క్రైం : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ కాలనీ మురుగుకాల్వలో మగ శిశువు మృతదేహాన్ని పందులు తీసుకెళ్తుండగా స్థానికులు ఎండీగౌస్, ఎండి అఫ్జల్ అలీలు మంగళవారం గుర్తించారు. వెంటనే పందులను తరిమివేసి విషయాన్ని స్థానిక వీఆర్వో నాగయ్య దృష్టికి తీసుకెళ్లారు. వీఆర్వో ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. శిశువు మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు.

వికలాంగుడికి వైద్యం చేస్తామని

రూ.24వేలు బురిడీ



వికలాంగుడి తండ్రి జుట్ల రాజు

కృష్ణ: ఆయుర్వేద వైద్యం చేస్తామని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తు లు వికలాంగుడికి బురిడీ కొట్టిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణ మండలం హిందూపూర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడు జుట్ల రాజు కథనం మేరకు.. తన కుమారుడు ఏడేళ్ల శివప్రసాద్ మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం తెల్లవారు జామున తన నివాసానికి చేరుకొని ధన్వంతరి ఆయుర్వేదం మందులతో చికిత్స చేసి పూర్తిగా నయం చేస్తామని నమ్మబలికారు. ధన్వంతరి ఆయుర్వేదంతోపాటు ఉచితంగా పరికరాలు అందిస్తామని, 4నె లలకు సరిపడా మందుల కోసం రూ.24వేలు ఇవ్వాలని చెప్పారన్నారు. వారిని నమ్మి తాను రూ.24వేలు అందించగా, ఆ డబ్బును తన కుమారుడి పైనుంచి దిష్టి తీసి బ్యాగులో వేసుకున్నారన్నారు. అనంతరం వారి బ్యాగులోంచి ఏదో పౌడర్ తమవైపు చల్లడంతో మాట రాలేదని, చూస్తుండగానే డబ్బులు తీసుకొని ద్విచక్ర వాహనంపై నుంచి పరారయ్యారని లబోదిబోమన్నారు. తేరుకుని వారి ఆచూకీకోసం వెతకగా అప్పటికే పరారయ్యారన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపారు.

జేఎన్‌టీయూ సీఈలో నేడు గ్రాడ్యుయేషన్ డే



మాట్లాడుతున్న జేఎన్‌టీయూ సీఈ చైర్మన్ కె.ఎస్.రవికుమార్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : ప్రస్తుత (2017) విద్యాసంవత్సరంలో బీటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు జేఎన్‌టీయూ సీఈ చైర్మన్ కె.ఎస్.రవికుమార్ తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని జేఎన్‌టీయూ సీఈలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్టిఫికెట్ల ప్రదానోత్సవం కార్యక్రమానికి సంబంధించి గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జేఎన్‌టీయూ సీఈ కళాశాలలో ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ అకడమిక్ ఫర్ స్కిల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుజీవ నాయర్ హాజరవుతున్నట్లు తెలిపారు. వారి చేతులమీదుగా విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టా అందజేయనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో కళాశాల కార్యదర్శి వెంకటరామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి, ప్లేస్‌మెంట్ అధికారి సాయికృష్ణ పాల్గొన్నారు.

కేఎల్ఐ ద్వారా సాగునీరందించాలి

కోడేర్: జొన్నలబొగుడ లిఫ్ట్ ద్వారా, జనుంపల్లి, తీగలపల్లి గ్రామాలకు కేఎల్ఐ కాల్వల ద్వారా సాగునీరందించాలని మాజీ ఎంపీపీ శేషన్న జనుంపల్లి సర్పంచ్ భాగ్యమ్మ, తీగలపల్లి సర్పంచ్ నిరంజనమ్మ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. జొన్నలబొగుడ లిఫ్ట్‌ద్వారా మండలంలోని అనేక చెరువులు, కుంటలు నింపుతున్నా తమ గ్రామాలకు నింపడంలేదని, ఇప్పటికైనా నింపకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.



వెంకటేశ్వర: గౌతంనంద
సత్యసాయి : ఫిదా

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	: 9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్ కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

అందని బీఎస్ఎన్ఎల్ నెట్ సేవలు

కోడేర్: మండల కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ సేవలు గత 15 రోజులుగా నెట్ సౌకర్యం లేక తహసీల్దార్, మండల పరిషత్, వెలుగు, వివిధ కార్యాలయాల్లో పనులు కాక అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ పనులకోసం వచ్చే ప్రజలు పనులు కాక నిరాశతో వెనుదిరిగి వెళుతున్నారు. బీఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి నెట్ సౌకర్యం కల్పించి తమ అవసరాలను తీర్చాలని కోడేర్ ప్రజలు కోరుతున్నారు.

నేడు ఏబీవీపీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్

కొల్లాపూర్ : ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం ఛలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు ఆ పరిషత్ తాలూకా కన్వీనర్ మెంటె శివకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 3 సంవత్సరాలు కావస్తున్నా పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఫీజులు విడుదల చేయలేదని పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేసి ఖాళీగా వున్న లక్ష ఉద్యోగాల భర్తీచేపట్టాలని, 30 యాక్టును రద్దుచేయాలని కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు మెంటె శివకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

పెంచిన జీతాలు పంపిణీచేయాలి

పెంట్లవెల్లి : పెంచిన ఆశ కార్యకర్తలు జీతాలు వెంటనే పంపిణీచేయాలని సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఈశ్వర్, కురుమయ్య, ఆశ కార్యకర్తలు చెన్నమ్మ, శారద, సుజాత, వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ కార్యకర్తల జీతాలు 6 వేలకు పెంచుతున్నామని ఆర్భాటంగా చెప్పి ఇంతవరకూ పంపిణీచేయలేదన్నారు. వెంటనే వారికి పెంచిన జీతాలు విడుదలచేయాలని డిమాండ్‌చేశారు.

కొల్లాపూర్‌లో : పెంచిన ఆశ కార్యకర్తలు జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం సీపీఎం డివిజన్ కార్యదర్శి డి.ఈశ్వర్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. వెంటనే ఆశ కార్యకర్తల న్యాయమైన సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన తప్పదనిఈశ్వర్ పేర్కొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేయాలని తహసీల్దార్‌కు వినతి

పెద్దకొత్తపల్లి : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దుచేసి పాతవిధానాన్ని వర్తింపచేయాలని టీపీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలోమంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో నియమించబడిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సీపీఎస్ విధానంలోనే పలువురు రిటైరయ్యారని, వారికి స్వల్పమొత్తంలో బెనిఫిట్స్ అందాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల సీపీఎస్‌ను రద్దుచేసి ఉద్యోగులందరికీ పాత విధానాన్ని వర్తింపజేయాలని వారు వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో ఆ యూనియన్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి నారాయణ, నాయకులు ఆంజనేయులు, పోషన్న, సురేందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత విధానాన్ని వర్తింపచేయాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి వివిధ సంఘాల నాయకులు మంగళవారం తహసీల్దార్ వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకంలో ఫండ్ మేనేజర్‌కు నికరంగా నిధులు జమచేయ బడుతున్నాయి కానీ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రిటైర్‌మెంట్ పెన్షన్ చెల్లింపునకు గ్యారెంటీ లేదన్నారు. పెన్షన్ పొందటం ఉద్యోగి హక్కు. అని సుప్రీంకోర్టు 1980లో తీర్పునిచ్చిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్, రాముడు, రాజేశ్వర్, సురేష్, వెంకటస్వామి, మంజుల, సతీష్ కుమార్ అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రద్దయిన బస్సులను నడపాలని రాస్తారోకో


బస్సును నడపాలని ఆందోళ చేస్తున్న విద్యార్థులు

కోడేర్: రద్దయిన బస్సులను వెంటనే నడపాలని కోడేర్ మండలం రాజాపూర్ గ్రామంలో విద్యార్థులు మంగళవారం ధర్నాచేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కొల్లాపూర్ డిపోనుండి ఉదయం 7గంటలకు వనపర్తికి బయలుదేరే బస్సు సు 4నెలల క్రితం రద్దుచేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వారం క్రితం ధర్నా చేపట్టినా డీఎం స్పందించపోవడంతో మళ్లీ ధర్నా చేపట్టామన్నారు. విషయం తెలుసుకున్న డీఎం రేపటినుంచి బస్సును నడిపేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.

నిలువనీడలేదు

- బస్టాండ్‌లేక ప్రయాణికుల అగచాట్లు


పెద్దకొత్తపల్లిలో ఎండలో నిలబడిన ప్రయాణికులు

పెద్దకొత్తపల్లి: పది, ఇరవై ఏళ్ల కాదు.. మండల వ్యవస్థ ఏర్పడినప్పటినుంచి పెద్దకొత్తపల్లిలో బస్టాండ్ లేక ప్రయాణికుల అవస్థలు చెప్పనలవికావు. నాగర్‌కర్నూల్, వనపర్తి, కొల్లాపూర్, అచ్చంపేటల మీదుగా వెళ్లే నాలుగు ప్రధాన కూడళ్ల కలిసిన పెద్దకొత్తపల్లి చౌరస్తాలో బస్టాండ్ లేక వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లికి ప్రతి రోజు వివిధ గ్రామాల నుంచి వేలాది మంది వచ్చి వెళ్తుంటారు. వారికి నిలవ నీడ లేక ఎండ, వాన, చలిలోనే బస్సుల కోసం ఎదురుచూడాల్సివస్తోంది. బస్టాండ్ నిర్మాణం కోసం 1991లో 50లక్షల రూపాయలు మంజూరైనా స్థలం లేకపోవడంతో ఆ నిధులు వెనక్కు వెళ్లాయి. అంతేకాక బస్సులు నిలిచే చోట తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులకు దప్పిక వేస్తే టీ తాగితే కానీ మంచినీళ్ల దొరకని పరిస్థితి నెలకొంది. బస్టాండ్ సౌకర్యం లేక వానాకాలంవర్షానికి తడుస్తూ, వేసవిలో ఎండ తీవ్రతకు గురవుతూ, చలి కాలంలో చలికి గజగజవణుకుతూనే బస్సుల కోసం ఎదురుచూస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సంబంధిత శాఖ అధికారులు బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

తాగు నీటి వసతి కల్పించాలి



బస్టాండ్ చౌరస్తాలో తాగు నీటి వసతి లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చౌరస్తాలో తాగు నీగొ సౌకర్యం కల్పించాలి.

- శివ, దేవలతిర్మలాపూర్

మరుగుదొడ్లు నిర్మించాలి



పెద్దకొత్తపల్లి బస్టాండ్ చౌరస్తాలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే వాటి నిర్మాణం చేపట్టి మహిళల ఇబ్బందులను తొలగించాలి.

- సురేష్ యాపట్ల

'ఎస్సీ వర్గీకరణ చేయాలి'

పెద్దకొత్తపల్లి : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో గత నెల 7న ప్రారంభించిన రిలే నిరాహారదీక్షలు సోమవారంతో ముగిశాయన్నారు. ఎన్ డీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ, మాదిగ ఉప కులాలకు విద్య, ఉద్యోగ, సాంఘిక సంక్షేమ రంగాల్లో న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజమౌళి, తాలుకా నాయకుడు నాగులపల్లి లక్ష్మయ్య, మండల నాయకులు రామకృష్ణ, బుడ గజంగాల రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.కృష్ణయ్య, మండల అధ్యక్షుడు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

'మైనింగ్ పనులను నిలిపివేయాలి'

పెద్దకొత్తపల్లి : సింగోటం గ్రామ సమీపంలో బొల్లిగట్టు దగ్గర జరుగుతున్న మైనింగ్ పనులను తక్షణమే నిలిపివేయాలని సీపీఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బాలనర్సింహ మంగళవారం డిమాండ్‌చేశారు. బొల్లిగట్టు దగ్గర చేపట్టిన మైనింగ్ పనులవల్ల శ్రీవారి సముద్రం చెరువుకట్ట దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. మైనింగ్ పర్మిషన్లను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని బాలనర్సింహ హెచ్చరించారు. అలాగే పాలమూర్-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోనున్న వారందరికీ ఎకరాకు రూ.12 లక్షలచొప్పున పరిహారంతో పాటు ఇంటికొక ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏసయ్య, సీపీఐ పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాసులు, నాయకులు టి నర్సింహ్మ, లక్ష్మణ్ స్వామి, మజీద్‌ఖాన్ పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

కొల్లాపూర్ : రామాపురం పాఠశాలలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. హెల్త్‌సూపర్‌వైజర్లు రాంమోహన్, రమేష్, రామాపురం సర్పంచ్ బాలరాజులు మాట్లాడుతూ తల్లిపాలలో దొరికే పోషకాల గురించి గర్భిణులు, విద్యార్థులకు వివరించారు. పిల్లలకు డబ్బాపాలు వద్దని తల్లిపాలే శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో హెచ్ ం శంకర్, ఏఎన్ ఎం సరళ, అంగన్ వాడీలు, రేవతి, లక్ష్మి రామకిష్టమ్మ, ఆశవర్కర్లు సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో రక్షాబంధన్

పెంట్లవెల్లి : మంచాలకట్ట గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినిలు తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాఖీ కట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్, సుచరిత, విజయలక్ష్మి, సీపీఎం మండల కార్యదర్శి కురుమయ్య పాల్గొన్నారు

పెద్దకార్పాముల ఉన్నత పాఠశాలలో

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని పెద్దకార్పాముల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎబివిపి ఆధ్వర్యంలో రాక్షబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రాఖీలు కట్టి, సోదర, సోదరుల అనురాగాన్ని ఆప్యాయతను చాటుకున్నారు. కార్యక్రమంలో ఎబివిపి నాయకుడు మెరుగు రాజు, సిద్ధార్థ, శివ, రాము, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




పెద్దకారుపాముల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు రాఖీలు కడుతున్న విద్యార్థినులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

మంచాలకట్ట గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- సర్పంచ్ ఉసేన్



పెంట్లవెల్లి : మంచాలకట్ట గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్నానని సర్పంచ్ ఉసేన్ తెలిపారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

గ్రామ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

గ్రామస్థులు, వార్డు సభ్యులను కలుపుకొని అన్ని సమస్యలు పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తున్నాము.

తాగునీటి సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తున్నారు..?

గ్రామంలో తాగునీటి సమస్య వేసవి కాలంలో కొంతవరకు ఇబ్బందిగా వున్నది. తాగునీటి సమస్య తీర్చేందుకు బోరువేశాము. ప్రస్తుతం గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూస్తున్నాం.

గ్రామంలో పారిశుధ్య పనులు చేపడుతున్నారా ?

గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపడుతున్నాం. వర్షాకాలం కావడంతో గ్రామంలోని వీధులగుండా ఎక్కడా చెత్తాచెదారం పేర్కొనకుండా చర్యలుతీసుకుంటున్నాం.

గ్రామంలో సీసీ రోడ్లు వేశారా ?

గత సంవత్సరం పుష్కరాల సమయంలో ఎన్ ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామంలో అన్ని వీధుల్లో సిమెంట్‌రోడ్లు వేశాం. మిగిలిన చోట్ల కూడా సీసీరోడ్లు వేసేందుకు కృషిచేస్తున్నాం.

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhrajyothy
మీ గ్రామంలో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

స్టాఫ్ రిపోర్టర్	998541 1502
బీసీ ఇన్‌చార్జి	998541 0921
వైద్యవిభాగం	95739 56521
వ్యవసాయం	98663 96565
వనపర్తిక్రైం	89855 34383
పురపాలకం	94410 24635
గోపాల్‌పేట	9440766142
ఖిల్లాఘనపురం	9704455456

సినిమా గైడ్



బృందావన్	: డీజే
శ్రీరామ	: గౌతమ్‌నంద
శ్రీనివాస	: ఫిదా
శ్రీవెంకటేశ్వర	: నక్షత్రం
శ్రీరంగ	: ఇదేమిదెయ్యం

వనపర్తిలో కూరగాయల ధరలు

టమాట	40	పచ్చిమిర్చి	40
కారకకాయ	40	ఉల్లిగడ్డ	12
ఆలుగడ్డ	20	బెండకాయ	40
క్యారెట్	80	క్యాబేజీ	30
బీన్స్	80	బీరకాయ	30
బీట్‌రూట్	40	క్యాప్సికం	60
చెవులకాయ	30	దొండకాయ	30
వంకాయ	20	క్యాలీఫ్లవర్	60

వనపర్తి గ్యాస్ సమాచారం

వెంకటేశ్వర	94401 56789
సాయి గాయత్రి	08545-232235
శ్రీబాలాజీ భారత్	08545-230024

వనపర్తి మండలం

తహసీల్దార్	- 9000101531
ఎంపీడీవో	- 8008901099
వ్యవసాయాధికారి	- 7288894325
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	- 9100121978
పీఆర్ఏఈ	- 9052818476
ఐబీ ఏఈ	- 9701375942
పశువైద్యాధికారి	- 7702771430
ఎస్సై	- 9440904757
ఏపీవో	- 7095505100
ఏపీఎం	- 8790990879
ఎంఈవో	- 9550414427

వృథాగా ప్రభుత్వం భవనం

● శిథిలావస్థకు చేరక ముందే వినియోగించుకోవాలి
● అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలి



వృథాగా ఉన్న పాలకేంద్ర భవనం

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని హైద్రాబాద్ రహదారి వైపు ఉన్న రేగులగడ్డ కాలనీలో ప్రభుత్వం లక్షల రూపాయలతో నిర్మించిన భవనం వృథాగా ఉంది. ఆ భవనంలో మొదటగా వాటర్‌షెడ్ కొనసాగింది. ఆ తర్వాత ఐకేపీ ఆధ్వర్యంలో పాలకేంద్రాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి జిల్లెల చిన్నారెడ్డి 2008 ఫిబ్రవరి 29న పాలకేంద్రాన్ని ప్రారంభించారు. కొన్ని రోజులు ఒకటవ మహిళా సంఘం వారు పాలకేంద్రాన్ని నడిపించారు. ఆ తరువాత లాభాలు రాకపోవడంతో పాలకేంద్రం మూత పడింది. ఎవరు కూడా పట్టించుకోకపోవడంవల్ల పాలకేంద్రం యంత్రాలు తుప్పుపట్టిపోతున్నాయని మరో పోటికి తరలించారు.ఇప్పటికి 5 సంవత్సరాలు గడుస్తున్న ఆ భవనం సంగతి ఎవరు పట్టించుకోకపోవడం వల్ల నేడు శిథిలావస్థకు చేరుకుంది. రేగుల గడ్డ కాలనీలో 200 కుటుంబాలు ఉన్నాయి. ఆ భవనంలో ఏదైన కార్యాలయలైన అంగన్‌వాడీ కేంద్రామన్న కొనసాగించి భవనం వృథాగా లేకుండా చూడాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

ఎంఎస్ఎఫ్ మోకాళ్లపై నిరసన



మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

వనపర్తిటౌన్: ఎస్సీ వర్గీకరణ ప్రస్తుత పార్లమెంట్‌లో చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో మోకాళ్లపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి కార్తిక్‌మాదిగ మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ త్వరగా బీజేపీ ఒత్తిడి కోసం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టకపోవడంతో మాదిగలు విద్యా, ఉద్యోగాలలో, రాజకీయంగా వెనుకబడ్డారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని చెప్పి నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో రాము, రాహుల్, అనిల్, పవన్, అరవింద్, రమేష్‌లు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలి

ఖిల్లాఘనపురం: పిల్లల ఆరోగ్యాన్ని నిరంతరం కాపాడాలని ఖిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మహేష్‌రెడ్డి, కమాలోద్దీన్‌పూర్ పీహెచ్‌సీ డాక్టర్ వంశీప్రియలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్త్ సూపర్‌వైజర్లకు గ్రామీణ వికాస కేంద్రం ఆధ్వర్యంలో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పౌష్టికాహారం, వివిధ దశల్లో వేయించాల్సిన టీకాలు, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై చర్చించి తగిన జాగ్రత్తలు పాటించేలా సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎండీహెచ్‌వో దేవేందర్, సూపర్‌వైజర్లు రాములు, ఎస్‌వీకే సిబ్బంది శంకర్, మమత, వెంకటమ్మ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక

● సీఐటీయూ జిల్లా నాయకుడు పుట్ట

ఖిల్లాఘనపురం: తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక జిల్లా సదస్సు వనపర్తిలోని ఎంబీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 12వ తేదిన నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా నాయకుడు పుట్ట ఆంజనేయులు అన్నారు. మంగళవారంమండల కేంద్రంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో మండల సీఐటీయూ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అవకాశాలు తక్కుతాయని ఆశించిన వారికి నిరాశే మిగిలిందని, విద్య, వైద్యం కార్పొరేట్ సంస్థల చేతుల్లో చిక్కి వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. 12న జరుగు జిల్లా సదస్సుకు ప్రజాయుద్ధనౌక గద్దర్, టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ విశ్వేశ్వర్, ప్రజాగాయకురాలు విమలక్క, గిరిజననేత దాస్‌రాంనాయక్ తదితరులు పాల్గొన్నారని, జిల్లా సదస్సుకు సీఐటీయూ మండల నాయకులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల సీఐటీయూ నాయకులు అరుణ, లక్ష్మీనారాయణ, బర్లయ్య, శేఖర్, సరస్వతీ, హమాలీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

పాన్‌గల్: మండలంలోని రేమద్దుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పరమేశ్వరెడ్డి కోరారు. మంగళవారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను, ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పాఠశాలలో తాగునీటి సమస్య, భోజన సిబ్బంది, తరగతి గదుల కొరతతో పాటు తదితర సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. గత నెలలో పాఠశాలను సందర్శించిన మంత్రి జూపల్లికి సమస్యలను విన్నవించినా నేటికి పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పాఠశాల, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్, రవీందర్‌సాగర్, నరసింహ్మా, సురేష్, రిజ్వాన్, శ్రీకాంత్, సాయి, సాద్విక్ ఉన్నారు.

బ్రాంచ్ కెనాల్‌ను పరిశీలించిన అధికారులు

ఖిల్లాఘనపురం: నేరేడు చెరువు రిజర్వాయర్ నుంచి ఘనపురంకు సాగునీరు వచ్చే బ్రాంచ్ కెనాల్‌ను మంగళవారం ఈఈ రాంచందర్, డిప్యూటీ ఈఈ అమర్‌సింగ్‌లు పరిశీలించారు. షాపూర్ గ్రామంలో మనపురానికి వచ్చి బ్రాంచ్ కెనాల్‌కు మొదట సర్వే చేసిన విధంగా కాకుండా కొందరి నాయకుల సూచనల మేరకు కాలువను మార్చారని, పేదల రైతుల భూముల్లో కాలువ వచ్చే విధంగా రూట్ మార్చారని గ్రామ రైతులు గత సోమవారం ప్రజావాణి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కలెక్టర్ సూచనల మేరకు బ్రాంచ్ కెనాల్ పరిశీలించినట్లు ఈఈ రాంచందర్ తెలిపారు. పేద రైతులకు ఇబ్బంది కలగకుండా పాత కాలువ వెంటనే బ్రాంచ్ కెనాల్ నిర్మించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్వేయర్ సుదర్శన్, ఉపసర్పంచ సోమ్లానాయక్, రైతులు ఆంజనేయులు, కొండయ్య, కృష్ణయ్య, చెన్నయ్య, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.



బ్రాంచ్‌కెనాల్ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రెడ్డి వర్గానికే సబ్సిడీ ట్రాక్టర్లా..?

● జిల్లా బీసీ సాధికారక సంస్థ అధ్యక్షుడు వెంకటరమణ



మాట్లాడుతున్న జిల్లా బీసీ సాధికారక సంస్థ అధ్యక్షుడు వెంకటరమణ, ఎంపీటీసీ

ఖిల్లాఘనపురం: రెడ్డి వర్గానికే సబ్సిడీ ట్రాక్టర్లా అని జిల్లా బీసీ సాధికార సంస్థ అధ్యక్షుడు వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రైతుల కోసం ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో ట్రాక్టర్లు అందజేస్తుందని, దీనిలో భాగంగా అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సబ్సిడీ ట్రాక్టర్లు అందుతున్నాయని విమర్శించారు. నిజమైన వ్యవసాయ రైతుకు కుచ్చుటోపి పెడుతూ అగ్రవర్ణాలైన రెడ్డి వర్గానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి బీసీలను, ఎస్సీ ఎస్టీలను తుంగలో తొక్కుతున్నారన్నారు. జిల్లాలో ఈ ఏడాది 21 మందికి సబ్సిడీ ట్రాక్టర్ల జాబితా రాగా అందులో జిల్లా వ్యాప్తంగా 7 శాతం ఉన్న రెడ్డి వర్గానికి 10 సబ్సిడీ ట్రాక్టర్లను ఇస్తూ 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఎంపిక చేయడం ఎంత వరకు సబబుమని ఆరోపించారు. ఈ అన్యాయంపై కలెక్టరేట్ ముట్టడిస్తామని ఇప్పటికైనా సరైన న్యాయం జరగకపోతే వ్యవసాయ కార్యాలయంతో పాటు మండల కార్యాలయాలను దిగ్బంధం చేస్తామన్నారు. ఈ ఏడాది ఖిల్లాఘనపురం మండలానికి అయిదు సబ్సిడీ ట్రాక్టర్లు రాగా అందులో నాలుగు రెడ్డి వర్గానికే చెందినవని, ఒక్కటి మాత్రం బీసీలకు అంటగట్టారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్, ఆంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలి

ఖిల్లాఘనపురం: సమగ్ర సర్వేలో భాగంగా ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలని ఇంటింటి సర్వేలో తహసీల్దార్ హరిలాల్ తెలిపారు. మంగళవారం మండలంలోని అప్పారెడ్డిపల్లి, ఉప్పరిపల్లి గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న వివరాలతో పాటు, బ్యాంకు ఖాతాలు, ఆధార్ నంబర్లు, పట్టాపాసుపుస్తకాలు, ఇనాంభూములు తదితర అంశాలను నమోదు చేస్తున్నామని ముఖ్యంగా కుటుంబ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌వో మురళీధర్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

నేడు హాస్టల్ విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

వనపర్తిటౌన్: నేడు జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ హాస్టల్ విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా అసిస్టెంట్ సాంఘీక సంక్షేమాధికారి వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. పీర్లగుట్టలలో ఉన్న ఎస్సీ పాఠశాల హాస్టల్‌లో నిర్వహిస్తున్నామని, సీజనల్ వ్యాధుల పట్ల రక్త పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

తెగుళ్ల నివారణకు రైతులు జాగ్రత్తలు తీసుకోండి

● రఘురామ్, మండల వ్యవసాయ అధికారి



ఖిల్లాఘనపురం: తెగుళ్ల నివారణకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి రఘురామ్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

మండల వ్యాప్తంగా రైతులు ఏఏ పంటలు సాగు చేశారు.?

మండల వ్యాప్తంగా రైతులు 4వేల125 ఎకరాలలో పత్తిపంట, 2025 ఎకరాలలో మొక్కజొన్న, 925 ఎకరాలలో ఆముదం పంట, 1056 ఎకరాలలో జొన్న పంటలను సాగు చేశారు.

ప్రస్తుతం పంటల పరిస్థితి ఎలా ఉంది..?

వర్షాలు కురవగా పత్తి, మొక్కజొన్న, జొన్న, ఆముదం పంటలు వాడుముఖం పట్టాయి. దీనికి ఒక్క స్ప్రే పంపుకు 50 నుంచి 100 గ్రాముల యూరియా కలిపి పంటలపై పిచికారి చేసుకుంటే పది రోజుల వరకు నీటి ఎద్దడిని తట్టుకుంటాయి.

ప్రస్తుతం పత్తి పంటకు ఆకు ముడత వస్తుంది. దీనికి నివారణ చర్యలేంటి...?

పత్తి పంటలకు ఆకుముడత, తెల్ల దోమ సోకడం జరుగుతుంది. దీనితో పాటు పేను బంక ఎక్కువైయ్యింది. దీనికి ఒక ఎకరాకు 400 మి.లి. మోనోక్రోటోపాస్, 150మి.లి. ఇమిడాక్లోప్రైడ్ నీటిలో కలిపి పిచికారి చేసుకుంటే తెగుళ్లను నివారించవచ్చు.

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!





బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్



బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె డి డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహా' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహా అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : --------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పధ్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **696**
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** **300**
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చురీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటొమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: **13**
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్ , పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
   1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
   3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
   1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
   1) మొదటి చార్టర్ చట్టం - 1793
   2) రెండో చార్టర్ చట్టం - 1813
   3) మూడో చార్టర్ చట్టం - 1883
   4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
   1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
   1) నెహ్రూ
   2) సర్దార్ వల్లభాయ్ పటేల్
   3) సుభాష్ చంద్రబోస్
   4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
   1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ ఛైర్మన్?
   1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
   3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
    1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
    1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
    1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
    3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1856 2) 1857
    3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
    1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
    3) విలియం బెంటింగ్
    4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
    1) రవీంద్రనాథ్ ఠాగూర్
    2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) సుభాష్ చంద్రబోస్
    4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
    1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
    3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
    1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
    3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ ఛైర్మన్?
    1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
    3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
    1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
    3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
    1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
    3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
    1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
    1) దాదాబాయి నౌరోజీ
    2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
    3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
    1) 1909 చట్టం 2) 1813 చట్టం
    3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
    1) లార్డ్ మెకాలే 2) మార్లే
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
    1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
    1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
    1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
    3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
    1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



    1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
    1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
    3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
    1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
    3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
    1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
    3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
    1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్ ముఖ్
    4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
    1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
    3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
    3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
    1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
    3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
